పూజ గదిలో మంటలు..

ఎర్రగడ్డ, జనవరి 29: పూజ నిమిత్తం వెలిగించిన దీపాల నుంచి పూజ గదితో పాటు పక్క గదిలోకి మంటలు వ్యాపించాయి. బోరబండ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు.. సోమవారం మధ్యాహ్నం సారథి హౌసింగ్ సొసైటీలోని వైష్ణవి అపార్ట్‌మెంట్స్‌లోని రెండో అంతస్తులో ఓ ప్లాట్ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని స్థానికులు గమనించారు. విషయం తెలుసుకున్న బోరబండ పోలీసులు సనత్‌నగర్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం చేరవేశారు. వెంటనే ఫైరింజన్‌తో వచ్చిన సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చారు. కాగా ఈ ప్రమాదంలో రూ.30 వేల నగదు, దుస్తులు, పరుపులతో పాటు కొన్ని విలువైన వస్తువులు బుగ్గిపాలయ్యాయని పోలీసులతో బాధితులు పేర్కొన్నారు.

సీఐ ప్రేమ్ కుమార్‌కు బెయిల్

పరారీలోనే దుర్గారావు.?

ఖైరతాబాద్, జనవరి 29 : బోధన్ మాజీ ఎమ్మెల్యే కొడుకు కేసులో అరెస్టు అయిన సీఐ ప్రేమ్ కుమార్‌కు నాంపల్లి 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో పంజాగుట్ట సీఐ దుర్గారావు ఇంకా పరారీలోనే ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. అన్ని కోణాల్లో కేసు విచారణ చేస్తున్నామని, నిందితులపై చర్యలు తప్పవని అన్నారు.

నకిలీ పాస్‌పోర్ట్ కేసులో..

ముగిసిన నిందితుల కస్టడీ

విదేశాలకు వెళ్లిన వారి వివరాలను సేకరిస్తున్న సీఐడీ

సీఐడీ అదుపులో మరో నలుగురు

స్పెషల్ బ్రాంచ్ పోలీసుల హస్తంపై ఆరా..!

అన్ని విమానాశ్రయాలను అప్రమత్తం చేస్తూ.. లుకౌట్ నోటీసులు జారీ

నాంపల్లి కోర్టులు, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : నకిలీ పాస్‌పోర్టు కేసులో సీఐడీ కస్టడీ ముగియడంతో 13 మంది నిందితులను సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చారు. 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన పోలీసులు.. కస్టడీ గడువు ముగియడంతో నిందితులను కోర్టు ఎదుట హాజరుపర్చగా.. రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో నిందితులందరినీ చంచల్‌గూడ జైలుకు తరలించారు. కస్టడీ సమయంలో నిందితుల నుంచి సీఐడీ అధికారులు కీలక సమాచారాన్ని సేకరించారు. ఈ సమాచారం ఆధారంగా నకిలీ పాస్‌పోర్టులపై విదేశాలకు వెళ్లినవారి వివరాలను కూడా సేకరించారు. పాస్‌పోర్టులు ఇప్పించడంలో స్పెషల్ బ్రాంచ్‌కు చెందిన అధికారుల హస్తం కూడా ఉన్నదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన వారు అధికంగా ఉన్నారని గుర్తించారు. నకిలీపాస్ పోర్టులను రద్దుచేయాలని కోరుతూ ఇప్పటికే ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి సీఐడీ అధికారులు లేఖ రాశారు. దేశంలోని అన్ని విమానాశ్రయాలను అప్రమత్తం చేస్తూ.. లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారు. చెన్నైకి ఏజెంట్ మురళీధరన్, హైదరాబాద్‌కు చెందిన సత్తార్ నకిలీ పత్రాలు తయారు చేయడంలో కీలకపాత్ర పోషించారని, వీరిద్దరూ ప్రధాన నిందితులు కావడంతో పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించారు. నకిలీ పాస్‌పోర్టు రాకెట్‌ను గుర్తించేందుకు సీఐడీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 92 అక్రమ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. మరో నలుగురిని కూడా సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సీఐడీ ఈ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసింది. నిందితుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నదని సీఐడీ అధికారులు చెబుతున్నారు.

పదిలో వందశాతం సాధించాలి

కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి విజయకుమారి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 29: పదో తరగతి వార్షిక పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా పనిచేయాలని ఉపాధ్యాయులు, అధికారులను ఉద్దేశించి మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయ కుమారి అన్నారు. కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో సోమవారం ఆమె పాల్గొన్నారు. విజయ కుమారి మాట్లాడుతూ, రానున్న పదో తరగతి వార్షిక పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణతను సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. 10/10 జీపీఏ పాయింట్లు సాధించే విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన వనరులను కల్పించాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధనతో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఫిబ్రవరిలో గ్రాండ్ టెస్ట్‌లు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకోవాలని, ప్రత్యేక తరగతులతో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులన్నారు.

సమావేశంలో కలెక్టర్ గౌతమ్, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి: కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో అట్రాసిటీ కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ నిఖిత పంత్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటేశ్, ధన్‌రాజ్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

పోక్సోపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : పోక్సో చట్టంపై బాలలకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ అంశంపై మూడు రోజుల పాటు సీసీఎస్‌లోని భరోసా (సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, నగర జాయింట్ సీపీ (క్రైమ్స్) ఏవీ రంగనాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి రోజు 100మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భద్రత డీసీపీ కవిత, తదితరులు పాల్గొన్నారు.

చనిపోయి.. జీవితాన్ని ప్రసాదించి

మన్సూరాబాద్/ఖైరతాబాద్, జనవరి 29 : బ్రెయిన్‌డెడ్ అయిన ఓ వ్యక్తి మరి కొందరికి కొత్త జీవితాన్ని ప్రసాదించాడు. వివరాల్లోకి వెళితే... హయత్‌నగర్ కల్వంచ, శాంతినగర్‌కు చెందిన నోముల మల్లారెడ్డి (60) వ్యాపారస్తుడు. ఈ నెల 23న ఉదయం 6 గంటలకు హయత్‌నగర్, భాగ్యలత బస్టాప్ వద్ద రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన మల్లారెడ్డిని చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోకి కామినేని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ 28న సాయంత్రం 4:16 గంటల సమయంలో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించారు. విషయం తెలుసుకున్న జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అవయవ దానం చేసేందుకు ఒప్పుకోవడంతో రెండు కిడ్నీలు, లివర్, రెండు కార్నియాలను సేకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్‌ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, విడ్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 క్షే॥; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

TOURS & TRAVELS

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో॥, 22 యా॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, కేదార్ యాత్రలకు సంప్ర॥: భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

PLOT FOR SALE

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★ఇబ్రహీంపట్నంనందు HMDA, RERA అప్రూవల్‌తో డెవలప్ చేయబడిన వెంచర్‌నందు ప్లాట్లు అమ్మకమునకు కలవు. 150 & 181 గజాల ప్లాట్లు కలవు. 9381239765, 8179212346. NT-313993

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

FLAT FOR SALE

★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313878

★Invictus BPO Services is hiring Telecallers who are fluent in Telugu. Salary range is 11000 to 12000. No Sales, No Target. Please Contact: HR at 9381839005. NT-46926

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319424-All

లేడీ టెలికాలర్స్

★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు ''లేడీ టెలికాలర్స్'' కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం॥లు. హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా ''టైలర్స్'' మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

EDUCATION

★L.B. నగర్ నుండి హయత్‌నగర్ వరకు రన్నింగులో గల స్కూల్స్ లీజుకు/కొనుటకు కావలెను. సంప్ర: 8639545438. NT-319676

SCHOOL BUILDING LEASE

★(G+3) Area 700 SqYds, 10567 Sft (Each Flr 2561 Sft), 16 Rooms, Play Ground, Chaitanyapuri, Next to Chaitanyapuri P.o., Dilsukhnagar, call: 8978705857, 9581455855. NT-319675

CHANGE OF NAME

★I, A.SUNEETHA, D/o. A.ANJAIAH, W/o. Late Sambari Srikanth, Aged about 45 years, R/o. H.No. 5227, MAC Society, Annamayya Road, R.C.Puram Mandal, BHEL, Sangareddy District, T.S., I am intend to Change My Name after Marriage as SAMBARI ARCHANA, W/o. Late Sambari Srikanth as per Astrology. NT-311066

CHANGE OF NAME

I, ENUGU KALPANA REDDY, W/o. ENUGU SUDHEER REDDY (New Name), previously called SAMALA KALPANA, D/o. BUCHI REDDY (Old Name), R/o. B-305, Maruthi Elite Gated Community, Water Tank Road, Near: Sri Chaitanya Junior College, Nizampet, Medchal- Malkajgiri Dist. T.S., India. solemnly declare

CHANGE OF NAME

★I, NIRAJ PARATE, S/o. Ashok Abaji Parate, R/o. House No. 6-59-1/503, Vikas Residency, Chandanagar, Hyderabad, Rangareddy-500 050 have Changed My Name to NIRAJ ASHOKRAO PARATE for all purposes. NT-9981

★I, NAVIA, D/o. Sujiv Nair, R/o. 16-118, Sainagar Colony, Trimulgherry-500 015, Secunderabad, TG, have Changed My Name to NAVIA NAIR, D/o. Sujiv Nair. NT-08686

★I, RESHMA, W/o. Shaik Burhan, R/o. H.No. 9-4-27/6, L.B. Nagar, Old Bowenpally, Secunderabad, Hyd-009, TS. Changed My Name from RESHMA BEGUM to RESHMA. NT-319677

★I, SRAVANTHI ALLA, W/o. Nagesh Reddy Alla, R/o. Flat 102, VSR Classic, Chanda Nagar, Hyderabad, TS. have Changed My Name to SRAVANTHI BONKA as per My Aadhar Card. NT-319427

★I, PASUPULETI NAGA VENKATA DURA SAI KIRAN, S/o. P. Srinivasa Rao, R/o. EWS 193, Road No. 2, Near Dhanalakshmi Center, KPHB Colony, Hyderabad-72, T.S. have Change My Name as PASUPULETI NAGA VENKATA DURGA SAI KIRAN. NT-319818

LOST

★I, B.BANSILAL, S/o. B.Satyanarayana, 45 yrs., R/o. Flat No. 8, Block No. 88, Indiramma Colony, Borampet, Hyd-043, TS. My Original Sale Deed bearing No. 6116/1985, 25-05-1985, property at Plot No. 60, Block-C, 300 Sq.yds., 250.8 Sq.meters, Edula Nagulapalli Village, Sangareddy Taluk, Sangareddy Dist. has Lost by me while house shifting from Premnagar to Erragadda, Dt. 20-01-2024. If found, Call: 9866085649. NT-96372

★I, MOHAMMED ABDUL QAVI, S/o. Mohammed Abdul Ali, R/o. 13-1-145, Mangal Hat, Hyd., T.S. Lost My Passport No. 7771627 while travelling from Mangal Hat to Asif Nagar. If found, pl. Call: 7842602700. NT-311505

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

సుల్తాన్‌బజార్, జనవరి 29 : ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గన్‌ఫౌండ్రీలోని ప్రభుత్వ ఆలియా మోడల్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసేన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ జి.విశ్వనాథం గుప్తాలతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పర్యవేక్షించి విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : యూసుఫ్‌గూడ ప్రథమ పటాలంలో కమాండెంట్ పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అమృత విశ్వ విద్యాపీఠం సౌజన్యంతో సోమవారం నిర్వహించిన మిత్ర షేర్ అండ్ షైన్ కార్యక్రమాన్ని తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టీఎస్ఎస్‌పీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, డీఐజీ సిద్దిఖీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నరేందర్ సింగ్, అధికారులు, ఏవీవీ పీఠం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

అర్జీలకు వెంటనే పరిష్కారం చూపండి..

సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణిలో వివిధ సమస్యలపై 138 ఫిర్యాదులు అందాయి. బల్దియా ప్రధాన కార్యాలయం, శేరిలింగంపల్లి, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, చార్మినార్, ఎల్బీనగర్, ఖైరతాబాద్‌లోని జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. బల్దియాప్రధాన కార్యాలయంలో 37, చార్మినార్ జోన్‌లో 10, సికింద్రాబాద్ 10, కూకట్‌పల్లి 39, శేరిలింగంపల్లి 29, ఖైరతాబాద్ 1, ఎల్బీనగర్ 12 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులకు వారం రోజుల్లోగా పరిష్కారం చూపుతామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ హామీ ఇచ్చారు.

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా మొత్తం 35 అర్జీలు వచ్చినట్లు వెల్లడించారు. ఇండ్ల నిర్మాణాల కోసం 20, ఇతర 15 వరకు వచ్చాయని కలెక్టర్ అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, ఆర్డీవోలు సూర్యప్రకాశ్, రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

మల్కాజిగిరి, జనవరి 22 : యువకుడి హత్యకేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పరిగూడ పిట్టల బస్తీకి చెందిన ఆశాదేవి ఇంట్లో ఒడిశాకు చెందిన బ్రహ్మానంద బిసోయ్‌తో పాటు మరో ఐదుగురు కిరాయికి ఉంటున్నారు. వీరందరూ సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే జనవరి 11న మధ్యాహ్నం కిరాయికి ఉంటున్న గదిలో వారు గొడవపడ్డారు. ఈ క్రమంలో ఆకుల్‌నాయక్, బిహానో బిసోయ్‌లు బుళ్లు(35)ను ఇనుపరాడ్డుతో కొట్టి హతమార్చారు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆకుల్‌నాయక్, బిహానో బిసోయ్ అక్కడినుంచి పారిపోయారు. గమనించిన ఇంటి యజమాని ఆశాదేవి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

హుక్కా సెంటర్‌పై ఎస్‌ఓటీ దాడి

బడంగ్‌పేట, జనవరి 29 : నగర శివారులోని హుక్కా సెంటర్‌పై ఎస్‌ఓటీ పోలీసులు దాడులు జరిపి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రకుంట మదీనాబజార్‌లో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ పోలీసులు సోమవారం కేంద్రంపై దాడిచేసి షాహిన్‌నగర్‌కు చెందిన అబ్దుల్, బార్కస్‌కు చెందిన హబీబ్‌అమీద్ సాగర్, షాహినగర్‌కు చెందిన అనాస్(25), సంతోష్‌నగర్‌కు చెందిన గౌస్ సమీ(19) చంద్రాయణ గుట్టకు చెందిన మహ్మద్ అజీమ్ ఖాన్((18), షాహిన్‌నగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ మహబూబ్(19), సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఫకృలా ఖాన్(19), ఆర్ఎన్ కాలనీ సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ అక్బర్ (19)లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి హుక్కా పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

మైనర్‌పై లైంగిక దాడి.. 20 ఏండ్లు జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు 20 ఏండ్లు జైలు శిక్ష విధించడంతో పాటు రూ.25వేలు జరిమానా, బాధితురాలికి 5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని తీర్పు వెల్లడించింది. అదనపు పీపీ సునీత బర్ల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కేశంపేటకు చెందిన మణికొండ మహేశ్ వనస్థలిపురంలోని వెంకటరమణ కాలనీలో సెలూన్ షాపులో బార్బర్‌గా పనిచేస్తుండేవాడు. తన చెల్లికి స్నేహితురాలైన మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకొని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తె